APTEL/26/A4269

# అనంత సూర్య

www.ananthasurya.com తెలుగువార్త

ప్రచురణ : అనంతపురం / శ్రీ సత్యసాయి ఎడిటర్ : సి హరికృష్ణ శుక్రవారం 19, జూన్ 2026 సంపుటి: 01 సంచిక :23 పేజీలు : 04 వెల: 2-00/-

## కూటమి ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించిన మంత్రి

- ఒంగోలులో 'నమ్మకం అభివృద్ధి, సంక్షేమం' విజయోత్సవ సభ
- గుండ్లకమ్మ ప్రాజెక్టు పనులు వేగవంతం చేస్తున్నామని వెల్లడి
- ప్రజల విశ్వాసమే ప్రభుత్వ బలమని వ్యాఖ్య

ఒంగోలు, జూన్ 18: ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలులో నిర్వహించిన కూటమి ప్రభుత్వ "నమ్మకం అభివృద్ధి, సంక్షేమం" విజయోత్సవ సభలో రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం

2లో






2లో

## రైతు భరోసా నిధుల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

- జూన్ 30న మధిరలో రైతుల సమ్మేళనం
- ఏడు రకాల సన్న ధాన్యాలకు బోనస్ ప్రకటింపు
- నీట్ విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, జూన్ 18: వానాకాలం పంటల సాగుకు రైతులకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా నిధులను విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రుల సమావేశం నిర్ణయించింది. ఈ నెల 30న ఖమ్మం జిల్లా మధిరలో భారీ స్థాయిలో

## పారిశ్రామిక ఎగుమతులను ప్రోత్సాహించాలి



**- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

అనంతపురం, జూన్ 18 అనంత సూర్య : జిల్లాలో పారిశ్రామిక ఎగుమతులను ప్రోత్సాహించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో 69వ జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్ట్రిక్ ఇండస్ట్రీస్, ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ) సమావేశం నిర్వహించారు.

2వ పేజీలో

## ఐపీఎస్ సునీల్ నాయక్‌పై హైకోర్టు కీలక వ్యాఖ్యలు




2లో

- ముందస్తు బెయిల్ విచారణలో తీవ్ర పరిశీలనలు
- 'పార్లమెంట్‌పై దాడి చేసిన వారికీ, ఎంపీపై కస్టోడియల్ టార్చర్ చేసిన వారికీ తేడా లేదు'
- సరెండర్‌పై స్పష్టత ఇవ్వాలని సూచించిన ధర్మాసనం

అమరావతి, జూన్ 18 : మాజీ ఎంపీ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రజాప్రతినిధిపై కస్టోడియల్ టార్చర్ వంటి ఆరోపణలు అత్యంత తీవ్రమైనవని పేర్కొంటూ, పార్లమెంట్‌పై దాడి చేసిన వారికీ, ఒక ఎంపీని కస్టోడియల్ టార్చర్‌కు గురిచేసిన వారికీ మధ్య పెద్ద తేడా లేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ వ్యవహారంలో ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ సునీల్ నాయక్ పాత్ర కీలకంగా ఉన్నట్లు ప్రాథమికంగా కనిపిస్తోందని హైకోర్టు అభిప్రాయపడింది. ఎంపీపై టార్చర్ జరగబోతున్న విషయం ఆయనకు ముందే తెలిసి ఉండవచ్చని కోర్టు వ్యాఖ్యానించింది. అలాంటి ఘటనల్లో భాగస్వామి కాకుండా తనను తాను నియంత్రించుకోవాల్సిన బాధ్యత ఉన్నతాధికారిపై ఉంటుందని స్పష్టం చేసింది. సునీల్ నాయక్ ఎప్పటిలోగా సరెండర్ అవుతారో కోర్టుకు తెలియజేయాలని ధర్మాసనం సూచించింది.

## గ్రీనింగ్ సొసైటీ ఏర్పాటును వేగవంతం చేయాలి: ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



- జులై 3లోగా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశం
- పతి గ్రామ పంచాయతీలో నర్సరీల ఏర్పాటుపై దృష్టి
- సీడ్ బాల్స్ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దాలని సూచన

అమరావతి, జూన్ 18 : రాష్ట్రంలో పచ్చదనాన్ని 50 శాతానికి పెంచే లక్ష్యంతో ప్రతిపాదించిన గ్రీనింగ్ సొసైటీ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ మరియు పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. జులై 3వ తేదీలోగా గ్రీనింగ్ సొసైటీకి సంబంధించిన అన్ని ప్రక్రియలు పూర్తి కావాలని స్పష్టం చేశారు. వెలగపూడి సచివాలయంలో అటవీ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. గ్రీనింగ్ సొసైటీకి సంబంధించిన నిబంధనలు, నియామకాలు, విధివిధానాలు అన్నీ ప్రెసిడెన్షియల్ ఆర్డర్--2025కు అనుగుణంగా ఉండాలని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. రాష్ట్ర పర్యావరణ పరిరక్షణకు ఈ ప్రాజెక్టు అత్యంత కీలకమైనదని, ఎలాంటి జాప్యం లేకుండా కార్యరూపం దాల్చేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.

## ఆక్వా ఫీడ్ ధర కిలోకు మరో రూ.4 తగ్గింపు

- ఆక్వా రైతుల సమస్యలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ఫీడ్ తయారీదారులతో చర్చించి నిర్ణయం
- ఆక్వా రంగ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబాటు

అమరావతి, జూన్ 18 : ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా రైతులకు ఊరట కలిగించేలా ఆక్వా ఫీడ్ ధరలను కిలోకు మరో రూ.4 తగ్గించాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.



2వ పేజీలో



## కదిరిలో బీజేపీలో భారీ చేరికలు

2లో

కదిరి భారతీయ జనతా పార్టీలో చేరికలు: భారతీయ జనతా పార్టీ కదిరి నియోజకవర్గం పరిధిలోని భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర నాయకులు మిట్టా వంశీకృష్ణ సమక్షంలో తనకల్లు మండలం కొక్కంటి క్రాస్ పరిధిలోని మహిళలు యువకులు పెద్ద ఎత్తున నరేంద్ర మోడీ గారి దేశంలో చేపడుతున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకున్నారు భవిష్యత్తులో భారతీయ జనతా పార్టీ అభివృద్ధితో పాటు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారి ప్రజలకు అందజేస్తున్న పథకాలను ప్రజలు లేక తీసుకెళ్లి లబ్ధిదారులకు అందేలా చూస్తామని తెలిపారు

## డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా కఠిన చర్యలు

- పరవాడలో భారీ మొత్తంలో గంజాయి, హాశిష్ ఆయిల్ ధ్వంసం
- 234 గ్రామాలు 'డ్రగ్ ఫ్రీ విలేజెస్'గా గుర్తింపు
- డ్రగ్ మాఫియాపై ఉక్కుపాదం మోపుతున్న ప్రభుత్వం
- మంత్రి వంగలపూడి అనిత

2లో



## ఎస్ఐఆర్ నిర్వహణలో అక్రమాలు జరుగుతున్నాయంటూ వైఎస్సా-ర్‌సీపీ ఆందోళన

- శింగనమల నియోజకవర్గంలో ఎన్నికల ప్రక్రియపై అభ్యంతరాలు
- రాజకీయ జోక్యంతో నిష్పక్షపాతత దెబ్బతింటోందని ఆరోపణ
- ఎన్నికల సంఘం జోక్యం చేసుకోవాలని డిమాండ్

అనంతపురం, జూన్ 18 : శింగనమల నియోజకవర్గంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం నిర్వహణ తీరుపై వైఎ-స్సార్‌సీపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్నికల నిబంధనలు, పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి పాటించకుండా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ నేతల ఆరోపణల



2లో

## బీజేపీ జాతీయ అధ్యక్షుడిని కలిసిన తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు

2వ పేజీలో

- రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆహ్వానం
- తెలంగాణ రాజకీయ పరిణామాలపై చర్చ
- పార్టీ బలోపేతంపై సమీక్ష



## ఎస్ఐఆర్ నిర్వహణలో అక్రమాలు జరుగుతున్నాయంటూ వైఎస్సార్‌సీపీ ఆందోళన

(మొదటి పేజీ తర్వాత)

ప్రకారం, అధికారికంగా బాధ్యతలు నిర్వహించాల్సిన బీఎల్‌వోలు, బీఎల్‌ఏల స్థానంలో అధికార పార్టీకి చెందిన రాజకీయ కార్యకర్తలు ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన ఓ నాయకుడు సచివాలయంలో అధికారిక వ్యవహారాల్లో పాల్గొనడం పలు అనుమానాలకు తావిస్తోందని విమర్శించారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన ఎన్యూమరేషన్ ఫారాలను ఇంటింటికి పంపిణీ చేయాల్సి ఉండగా, ప్రజలను సచివాలయానికి పిలిపించి అందజేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియలో రాజకీయ జోక్యం పెరగడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ముఖ్యంగా తమ పార్టీకి చెందిన బీఎల్‌ఏలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, కేవలం కూటమి పార్టీల కార్యకర్తలతో మాత్రమే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని వైఎస్సార్‌సీపీ నేతలు ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియలో అన్ని రాజకీయ పార్టీలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలని వారు డిమాండ్ చేశారు. అధికార యంత్రాంగం రాజకీయ పక్షపాతం లేకుండా వ్యవహరించి అన్ని పార్టీల ప్రతినిధులకు సమాన సమాచారం అందించాలని కోరారు. ఈ వ్యవహారంపై భారత ఎన్నికల సంఘం, సంబంధిత ఎన్నికల అధికారులు వెంటనే స్పందించి వాస్తవాలను పరిశీలించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం నిలబెట్టేలా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కూటమి ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించిన మంత్రి

(మొదటి పేజీ తర్వాత)

రామనారాయణ రెడ్డి, మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాస రెడ్డి, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలతో కలిసి సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందన్నారు. గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనాలు అందుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. గత పాలనలో ఏర్పడిన సమస్యలను అధిగమిస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమ పథకాల అమలు, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాల సృష్టి వంటి అంశాల్లో ప్రభుత్వం విశేష పురోగతి సాధించిందని వివరించారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ శాఖల ప్రదర్శన స్టాల్స్‌ను మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలును ప్రతిబింబించే ప్రదర్శనలను వీక్షించి అధికారులను అభినందించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన కల్పించడంలో ఇటువంటి ప్రదర్శనలు ఉపయోగపడతాయని అన్నారు. ప్రకాశం జిల్లా అభివృద్ధికి కీలకమైన గుండ్లకమ్మ ప్రాజెక్టు పనులను ప్రభుత్వం వేగవంతం చేస్తోందని మంత్రి తెలిపారు. నిర్వాసిత కుటుంబాల సంక్షేమానికి అవసరమైన నిధులు కేటాయించి వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జిల్లా అభివృద్ధికి అవసం–మైన మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడం, ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడం, అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.

## ఆక్వా ఫీడ్ ధర కిలోకు మరో రూ.4 తగ్గింపు

(మొదటి పేజీ తర్వాత)

సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఆక్వా రైతులు, ఫీడ్ తయారీదారులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆక్వా రైతులు గత ప్రభుత్వ హయాంలో ఫీడ్ ధరలు ఆరు సార్లు పెరిగాయని ముఖ్యమంత్రికి వివరించారు. 2019లో కిలో ఫీడ్ ధర రూ. 87.80 ఉండగా, గత ప్రభుత్వం పదవి వీడే సమయానికి అది రూ. 107.80కు చేరిందని తెలిపారు. ధరల పెరుగుదల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ అప్పటి ప్రభుత్వం సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఫీడ్ ధరలను కిలోకు రూ. 5.80 తగ్గించినట్లు రైతులు గుర్తు చేశారు. తాజాగా ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్షలో పాల్గొన్న ఫీడ్ తయారీదారులు మరో రూ. 4 తగ్గించేందుకు అంగీకరించారు. దీంతో ప్రస్తుతం కిలోకు రూ. 112గా ఉన్న ఫీడ్ ధర రూ. 108కు తగ్గనుంది. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆక్వా రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఆక్వా సాగుకు యూనిట్ విద్యుత్‌ను రూ. 1.50కే అందిస్తున్నందుకు కూడా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయాలు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి రైతుల లాభాలను పెంచేందుకు దోహదపడతాయని అభిప్రాయ పడ్డారు. గోదావరి జిల్లాలకు మాత్రమే పరిమితమైన ఆక్వా సాగును శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు తీర ప్రాంతమంతా విస్తరించేలా చేసిన ఘనత చంద్రబాబుదేనని రైతులు పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ఆక్వా రంగం కీలక పాత్ర పోషిస్తోందని, లక్షలాది కుటుంబాలు దీనిపై ఆధారపడి జీవిస్తున్నాయని తెలిపారు. ఆక్వా రైతులు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకుని మరింత లాభాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. లక్షలాది మంది జీవనాధారమైన ఆక్వా రంగాన్ని పరిరక్షించడం కూటమి ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. రంగం అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా కఠిన చర్యలు

(మొదటి పేజీ తర్వాత)

అనకాపల్లి, జూన్ 18: డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతోందని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. విశాఖపట్నం రేంజ్ పోలీసులు గంజాయి అక్రమ సాగు నిర్మూలనలో సాధించిన పురోగతిని ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. గంజాయి సాగుపై తీసుకున్న కఠిన చర్యల ఫలితంగా 29,840 ఎకరాల్లో ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహిస్తూ ఈ ఏడాది జనవరి నాటికే చారిత్రాత్మకంగా 'జీరో కల్టివేషన్' లక్ష్యాన్ని సాధించినట్లు మంత్రి వెల్లడించారు. గంజాయి సాగుకు బదులుగా రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించడంలో పోలీసు శాఖ, ఇతర ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేశాయని తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా ఇప్పటివరకు రాష్ట్రంలో 234 గ్రామాలను 'డ్రగ్ ఫ్రీ విలేజెస్'గా ప్రకటించినట్లు ఆమె చెప్పారు. గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. సమాజంలోని అన్ని వర్గాల సహకారంతో ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లా పరవాడలో 490 కేసులకు సంబంధించిన సుమారు 20,876 కిలోల గంజాయిని, 23.68 కిలోల హాశిష్ ఆయిల్‌ను సీనియర్ పోలీసు అధికారుల సమక్షంలో అధికారికంగా ధ్వంసం చేసినట్లు మంత్రి తెలిపారు. చట్టవిరుద్ధంగా స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాలను నిబంధనల ప్రకారం పూర్తిగా నిర్వీర్యం చేశామని పేర్కొన్నారు.

## బీజేపీ జాతీయ అధ్యక్షుడిని కలిసిన తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు

(మొదటి పేజీ తర్వాత)

న్యూఢిల్లీ, జూన్ 18 : తెలంగాణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణలో ఈ నెలాఖరులో జరగనున్న పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఆయనను ఆహ్వానించారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లు, పార్టీ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. తెలంగాణలో పార్టీ సంస్థాగత బలోపేతం, కార్యకర్తల పాత్ర, భవిష్యత్ కార్యాచరణపై కూడా అభిప్రాయాలు పంచుకున్నారు. తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితులు, వివిధ పార్టీల రాజకీయ వ్యూహాలు, ప్రజా సమస్యలపై కూడా ఈ సందర్భంగా చర్చ జరిగినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. రాష్ట్రంలో బీజేపీ విస్తరణకు చేపట్టాల్సిన చర్యలపై జాతీయ అధ్యక్షుడు సూచనలు చేసినట్లు సమాచారం. రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజల్లోకి పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు రామచందర్ రావు వివరించినట్లు తెలిసింది. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృత స్థాయిలో నిర్వహించాలని నిర్ణయించినట్లు సమాచారం.. రాష్ట్ర కార్యవర్గ సమావేశం విజయవంతం కావడానికి అవసరమైన సహకారం అందించాలని రామచందర్ రావు కోరగా, పార్టీ కార్యక్రమాల పట్ల పూర్తి మద్దతు ఉంటుందని జాతీయ అధ్యక్షుడు హామీ ఇచ్చినట్లు పార్టీ నాయకులు తెలిపారు. తెలంగాణలో పార్టీ బలోపేతం, రాజకీయ పరిస్థితులు, భవిష్యత్ వ్యూహాలపై జరిగిన ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది.

## గ్రీనింగ్ సొసైటీ ఏర్పాటును వేగవంతం చేయాలి: ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

(మొదటి పేజీ తర్వాత)

రాష్ట్రంలోని ప్రతి గ్రామ పంచాయతీలో ఒక నర్సరీ ఏర్పాటు చేయాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ఒకవేళ కొన్ని పంచాయతీల్లో నర్సరీ ఏర్పాటు సాధ్యం కాకపోతే, మూడు లేదా నాలుగు పంచాయతీలను కలిపి క్లస్టర్ విధానంలో నర్సరీలు ఏర్పాటు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ 'వీబీ-జీ రామ్ జీ' పథకంతో ఈ కార్యక్రమాన్ని అనుసంధానం చేసి నిధులు, ఉపాధి దినాలను సమర్థంగా వినియోగించుకోవాలని తెలిపారు. సమావేశంలో అటవీ శాఖ అధికారులు రాష్ట్రవ్యాప్తంగా 2.6 కోట్ల సీడ్ బాల్స్ సిద్ధం చేసినట్లు వివరించారు. ఈ వర్షాకాలంలో వాటిని అటవీ ప్రాంతాలు, ఖాళీ భూముల్లో వెదజల్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కొండ ప్రాంతాల్లో విత్తనాల చల్లింపు కోసం 40 నుంచి 50 అత్యాధునిక డ్రోన్లను వినియోగించనున్నట్లు వెల్లడించారు. దీనిపై స్పందించిన పవన్ కళ్యాణ్, సీడ్ బాల్స్ కార్యక్రమాన్ని కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రజా ఉద్యమంగా మార్చాలని సూచించారు. విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలు భాగసా–్వములయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో అంతరించిపోతున్న అరుదైన వృక్ష జాతుల సంరక్షణకు అటవీ శాఖ తీసుకుంటున్న చర్యలను పవన్ కళ్యాణ్ అభినందించారు. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో గుర్తించిన అరుదైన వెదురు జాతి 'బాంబూసా ఆంధ్రీకమ్' పరిరక్షణ కోసం అధికారులు చేపడుతున్న చర్యలను ప్రశంసించారు. ప్రస్తుతం కేవలం పది మొక్కలు మాత్రమే మిగిలి ఉన్న ఈ జాతిని విస్తరించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడం అభినంద నీయమన్నారు. అదేవిధంగా శేషాచలం అడవుల్లో మాత్రమే కనిపించే అరుదైన 'సైకాస్ శేషాచలన్సిస్' మొక్కల సంరక్షణకు కూడా అటవీ శాఖ చేస్తున్న కృషిని ప్రశంసించారు. అటవీ సంపద, జీవ వైవిధ్య పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, భవిష్యత్తు తరాలకు పచ్చని రాష్ట్రాన్ని అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. సమావేశంలో అటవీ, పర్యావరణ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఐపీఎస్ సునీల్ నాయక్‌పై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

(మొదటి పేజీ తర్వాత)

ముందస్తు బెయిల్ కోరుతూ విచారణ కొనసాగించాలా లేదా ముందుగా సరెండర్ అవుతారా అనే అంశంపై నిర్ణయం తీసుకోవాలని పేర్కొంది. దీనిపై పిటిషనర్‌తో చర్చించి కోర్టుకు వివరాలు అందిస్తామని సునీల్ నాయక్ తరపు న్యాయవాది తెలిపారు. ఇదిలా ఉండగా, రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో అప్పటి సీఐడీ అధికారులపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో అప్పటి సీఐడీ డీఐజీ సునీల్ నాయక్‌తో పాటు ఇతర అధికారులను కూడా పోలీసులు పలుమార్లు విచారించారు. గుంటూరులోని సీఐడీ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన విచారణలో పలు కీలక ప్రశ్నలు అడిగినట్లు సమాచారం. ఎంపీ అరెస్టు ప్రక్రియను ఎందుకు వీడియో చిత్రీకరణ చేయలేదని, చట్టపరమైన నిబంధనలు ఎందుకు పాటించలేదని విచారణాధికారులు ప్రశ్నించినట్లు తెలిసింది. గుండె శస్త్రచికిత్స చేయించుకున్న వ్యక్తిని వైద్య పర్యవేక్షణ లేకుండా తరలించడం, కేసు నమోదు ప్రక్రియ, ఆధారాల సేకరణ వంటి అంశాలపై కూడా ప్రశ్నలు ఎదురైనట్లు సమాచారం. అయితే అనేక ప్రశ్నలకు సునీల్ నాయక్ స్పష్టమైన సమాధానాలు ఇవ్వలేదని దర్యాప్తు వర్గాలు పేర్కొంటున్నాయి. కేసు దర్యాప్తు, ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ నేపథ్యంలో హైకోర్టు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయ, పరిపాలనా వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. తదుపరి విచారణలో సునీల్ నాయక్ తీసుకునే నిర్ణయం, దర్యాప్తు సంస్థల చర్యలు ఈ కేసు భవిష్యత్తు దిశను నిర్ణయించనున్నాయి...

## పారిశ్రామిక ఎగుమతులను ప్రోత్సాహించాలి

(మొదటి పేజీ తర్వాత)

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పరిశ్రమల ఏర్పాటుకు వచ్చే పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా అన్ని శాఖల వారు ప్రోత్సహించి పరిశ్రమలు ఏర్పాటు చేసేలా మంచి వాతావరణం కలగజేయాలన్నారు. పరిశ్రమల స్థాపనకు త్వరితగతిన అనుమతులు అందజేసేలా చూడాలన్నారు. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టము చేసేలా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి వారికి సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏపిఐఐసి పారిశ్రామికవాడలలో వివిధ దశలలో వున్న పరిశ్రమల ఉత్పత్తిని వేగవంతం చేయలని జెడ్‌ఎంని ఆదేశించారు. ఇంకా ఉత్పత్తి ప్రారంభించని యూనిట్లను వెంటనే ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని ఏపిఐఐసి జెడ్‌ఎంని ఆదేశించారు. జిల్లాలో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీలో 1 యూనిట్లకుగాను విద్యుత్ రాయితీ ఒక లక్ష్య 93 వేల 349 రూపాయలు, పెట్టుబడి రాయితీ కింద 9 యూనిట్లకుగాను 57 లక్షల 51 వేల 712 రూపాయలు సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలిపారు. ఈఓడిబి కింద వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతుల కోసం ఏప్రిల్ నుండి 91 దరఖాస్తులు అందగా, సింగల్ డెస్క్ విధానం ద్వారా 63 పరిశ్రమల కు అనుమతులు మంజూరు చేయగా, 5 దరఖాస్తులు తిరస్కరించగా, పెండింగ్ లో వున్న కాలుష్య నియంత్రణ మండలి పరిధిలోని 14 దరఖాస్తులు, ఫ్యాక్టరీ డిపార్ట్మెంట్ లో వున్న 4 దరఖాస్తులను, తూనికలు, కొలతలు శాఖ పరిధిలో వున్న 5 దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఇందులో భాగంగా 2025వ సంవత్సరంలో జరిగిన భాగస్వామ్య సదస్సు, ఎస్ఐపిబి సమావేశంలో ఆమోదించిన పరిశ్రమల మీద సమీక్షించారు. అలాగే పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ ఆమోదించిన ప్రాజెక్ట్ ల మీద అధికారులతో సమీక్షించి, త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పారిశ్రామికవాడలలో మౌలిక వసతులు కల్పించాలని ఏపీఐఏసి జెడ్‌ఎంని ఆదేశించారు. పిఎం విశ్వకర్మ పథకము కింద అర్హులైన లబ్ధిదారులకు వెంటనే శిక్షణ ఇప్పించాలని జిల్లా శిక్షణ మరియు నైపుణ్యాభివృద్ధి అధికారిని ఆదేశించారు. జిల్లాలోని సూక్ష్మ చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఉత్పాదకతను పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాంప్ కార్యక్రమములో భాగంగా నిర్వహించాల్సిన ఉద్యమ్, ఈఎసిపి, విడిపి, జెడ్ తదితర కార్యక్రమాలను సమీక్షించారు. పరిశ్రమలు ద్వారా ఉత్పత్తి అయ్యే వస్తువులను ఇతర దేశాలకు ఎగుమతి అయ్యేలా చర్యలు చేపట్టాలని, ముఖ్యముగా జిల్లాలో ఉద్యానవన ఉత్పత్తులను మంచి ఎగుమతులుగా ఇతర దేశాలకు ఎగుమతి అయ్యేలా చర్యలు చేపట్టాలని ఉద్యానవన శాఖ అధికారిని మరియు జనరల్ మేనేజర్ ని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎగుమతిదారులు సప్తగిరి క్యాంఫర్ మేనేజర్ హనీఫ్, ముదర్ ఎక్స్పోర్ట్స్ సుధీర్ పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డిఐసి జనరల్ మేనేజర్ నాగరాజ, ఏపీఐఏసి జెడ్‌ఎం నాగకుమార్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాధాకృష్ణ, కమర్షియల్ ట్యాక్స్ ఏసిటీవో కృష్ణారెడ్డి, నాబార్డు ఏజిఎం అనూరాధ, జిల్లా హార్టికల్చర్ అధికారి ఉమాదేవి, ఎల్డిఎం మారుతి శ్రీనివాసులు, ఫ్యాప్సీ ప్రతినిధి శేషాంజనేయులు, డిఎస్డిఓ ప్రతాప్ రెడ్డి, ఏపీఎస్ఎఫ్సి బ్రాంచ్ మేనేజర్ హమీద్ అన్సారి, ఫ్యాఫ్సియ ప్రతినిధి నాగరాజు, దియా ప్రతినిధి రాజశేఖర్, డిపిఓ నాగరాజునాయుడు, జిల్లా పరిశ్రమల శాఖ ఏడి రాజశేఖర్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధుల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

(మొదటి పేజీ తర్వాత)

రైతుల సమ్మేళనం నిర్వహించి, అదే వేదికపై రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాన్ని ప్రారంభించాలని తీర్మానించింది. నిధులను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసే ప్రక్రియ ప్రారంభం కానుంది. రైతులకు మరింత ప్రోత్సాహం కల్పించే ఉద్దేశంతో ఏడు రకాల సన్న ధాన్యాలకు బోనస్ చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మార్కెట్ డిమాండ్, వినియోగం, అధిక దిగుబడి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని బీపీటీ-5204, ఆర్ఎన్ఆర్-15048, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, కేఎన్ఎం-1638, డబ్ల్యూజీఎల్-44, కేఎన్ఎం-7715 రకాల ధాన్యాలకు బోనస్ వర్తింపజేయనుంది. రైతులు నాణ్యమైన సన్న ధాన్యాల సాగుకు ప్రోత్సాహం పొందేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ ఏడాది తెలంగాణ రైతులు దేశంలోనే రికార్డు స్థాయిలో అత్యధిక ధాన్యం ఉత్పత్తి చేశారని మంత్రులు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు దాదాపు 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి కొత్త రికార్డు సృష్టించిందన్నారు. అయితే ఇతర రాష్ట్రాలతో పోలిస్తే కేంద్ర ప్రభుత్వం తెలంగాణ నుంచి తక్కువ ధాన్యాన్ని సేకరిస్తోందని మంత్రివర్గ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. రాష్ట్రంలో పండిన మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కేంద్రాన్ని కోరింది. వానాకాలం సీజన్‌కు అవసరమైన ఎరువుల కోటాను వెంటనే విడుదల చేయాలని కూడా సమావేశం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎరువుల సరఫరా నిరంతరంగా కొనసాగాలని, ఇందుకోసం ఇప్పటికే పలుమార్లు కేంద్రానికి లేఖలు రాసినట్లు మంత్రులు తెలిపారు. రామగుండం ఎఫ్‌సీఐలో ఉత్పత్తి అవుతున్న యూరియాలో అధిక భాగం తెలంగాణకే కేటాయించాలని కూడా డిమాండ్ చేశారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు అవసరమైన అనువ-

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న లిఏక్ పేడ్ మాకే నామ్ అంబాసిడర్ సుంకర నవనీ ని అభినందించిన శబరిమల దేవస్థానం పరిపాలన అధికారి






అనంతపురం జూన్ 18 అనంత సూర్య : గురువారం కేంద్రియ విద్యాలయం విద్యర్థిని , జూనియర్ రెడ్ క్రాస్ వాలంటీర్ సుంకర నవని అయ్యప్ప మాల ను ధరించి కేరళ0 రాష్ట్రం లోని శబరిమలకు వెళ్లడం జరిగింది. ఈ శబరిమల యాత్రలో పంబ నుండి సన్నిధానం వరకు ఉన్న కొండ ప్రాంతంలో పాదయాత్ర లో అనంతపురం జిల్లా ఫారెస్ట్ రైంజ్ ఆఫీసర్ శివరాం ఆధ్వర్యంలో తాను స్వయంగా త-యారు చేసిన సీడ్ బాల్స్ ని విసరుకుంటూ.. అక్కడ వచ్చిన భక్తులకు ఏక్ పేడ్ మా కే నామ్ పై అవగాహనా కల్పించి, విత్తన బంతులను (సీడ్ బాల్స్) ను శబరిమల కొండ పై చల్లి, వచ్చిన మాలదారులకు, భక్తదులకు సీడ్ బాల్స్ ను పంచి పెట్టి, అవగాహనా కల్పించారు. ప్లాస్టిక్ రహిత శబరిమల యాత్ర కోసం తాను స్వయంగా ప్లాస్టిక్ రహిత యాత్రను చేయడం జరిగిందని శబరిమల సన్నిధానం నందుగల అయ్యప్ప స్వామి దేవస్థానం పరిపాలన అధికారి ఎస్. శ్రీనివాస్ గారిని కలిసి అయన కు కూడా సీడ్ బాల్స్ ను అందించి.. అలాగే స్వ-యంగా గీసిన మిషన్ గ్రీన్ క్లీన్ శబరిమల అనే నినాదంతో గీసిన చిత్ర పటాన్ని బహుకరించింది ఈ సందర్భంగా పరిపాలన అధికారి ఇంత చిన్న వయసులో పర్యావరణ పరిరక్షణ కోసం చిన్నారి నవని చేస్తున్న కృషిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రముఖ సామాజిక సేవా కార్యకర్త ఆశ్రయ కృష్ణారెడ్డి, అనంతపురం యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు ఎస్. బాలాజీ, మహేంద్ర, రాజా పాల్గొన్నారు.

# బి.యాలేరులో ఖేత్ బచావో అభియాన్



అనంతపురం రూరల్, జూన్ 18 అనంత సూర్య : శ్రీ కృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాల, ఆచార్య ఎన్ జి రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం బి. యాలేరు గ్రామం సందర్శించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ బి. రవీంద్రనాథ రెడ్డి రైతులకు ఎల్ నినో ప్రభావం గురించి వివరిస్తూ వ్యవసాయ భూములను రక్షించడానికి, నేల ఆరోగ్యాన్ని పెంపొందించడానికి, సహజ/సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం భారత ప్రభుత్వం చేపట్టిన ఒక ప్రతిష్టాత్మక ప్రచారం అని, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, భూసారాన్ని కాపాడటం దీని ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. వాతావరణంలో మార్పుల కారణంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని, అందుకు అనుగుణంగా కంది, ఆముదం వంటి పంటలు వేయాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వాడుకోని అ బి. రవీంద్రనాథ రెడ్డి, డాక్టర్ ఎం.రామకృష్ణ, సీనియర్ అధ్యాపకులు, బోధన సిబ్బందితో పాటు విద్యార్థులు యాలేరు గ్రామంలో ర్యాలీ నిర్వహించి నినాదాలు చేసి రైతులకు భూసార పరీక్ష, సుస్థిర వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం పట్ల అవగాహన కల్పించారు.

# లైబ్రరీ సైన్స్ సర్టిఫికేట్లపై అవాస్తవ ప్రచారాలపై ఖండన

అనంతపురం, జూన్ 18 అనంత సూర్య : కొన్ని విశ్వవిద్యాలయాలు జారీ చేసిన లైబ్రరీ సైన్స్ సర్టిఫికేట్లను సామాజిక మాధ్యమాలు, యూట్యూబ్‌లలో "ఫేక్" గా పేర్కొంటూ చేస్తున్న ప్రచారాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాదెండ్ల బాబ్జీ, జిల్లా అధ్యక్షులు కటిక జయరాం సంయుక్త ప్రకటన విడుదల చేశారు. చర్చలో ఉన్న సర్టిఫికేట్లు అన్నీ విశ్వవిద్యాలయాలు అధికారికంగా జారీ చేసినవే అన్నారు. వీటి గుర్తింపు, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ నిబంధనలపై కేవలం పరిపాలనా పరమైన ప్రశ్నలు మాత్రమే ఉన్నాయి తప్ప.. ఇవి నకిలీవి కావన్నారు. యు జి సి తన అధికారిక సమాచారంలో కేవలం యూనివర్సిటీల గుర్తింపు స్థితిని మాత్రమే పేర్కొంది తప్ప, ఎక్కడా వీటిని "ఫేక్" అని ప్రకటించలేదన్నారు. మనోభావాలు దెబ్బతీయవద్దని కోర్టులు, అధికారుల పరిశీలనలో ఉన్న ఈ అంశంపై తుది నిర్ణయం రాకముందే ఉద్యోగులను, అభ్యర్థులను "ఫేక్ సర్టిఫికేట్ హోల్డర్లు" గా చిత్రించడం అన్యాయం అన్నారు. మీడియా, సోషల్ మీడియా వేదికలు వాస్తవాలను ధృవీకరించుకున్న తర్వాతే వార్తలను ప్రసారం చేయాలని, ఉద్యోగుల గౌరవానికి భంగం



కలిగించవద్దని కోరారు.

# అమీన్ పీర్ పెద్ద దర్గాను దర్శించిన మాజీ క్రికెటర్ వసీం జాఫర్

## - సామరస్యానికి ప్రతీకగా నిలిచిన పవిత్ర సూఫీ పుణ్యక్షేత్రం వసీం జాఫర్

కడప (అనంత సూర్య ప్రతినిధి) : భారత మాజీ క్రికెటర్ వసీం జాఫర్ గురువారం ప్రపంచ ప్రసిద్ధి చెందిన కడప అమీన్ పీర్ పెద్ద దర్గాను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దర్గా శిష్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం దర్గా చారిత్రక, ఆధ్యాత్మిక విశిష్టతలను దర్గా ప్రతినిధులు



ఆయనకు వివరించగా, వసీం జాఫర్ ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. దర్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా వసీం జాఫర్ మాట్లాడుతూ, దేశ విదేశాల నుంచి భక్తులను ఆకర్షిస్తున్న కడప అమీన్ పీర్ పెద్ద దర్గా ఆధ్యాత్మికతకు, మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఇక్కడి ప్రశాంత వాతావరణం, భక్తి భావం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటాయని పేర్కొన్నారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఈ పవిత్ర సూఫీ పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, అవకాశం వచ్చినప్పుడల్లా మళ్లీ ఇక్కడికి వచ్చి దర్శనం చేసుకుంటానని తెలిపారు. కుల, మత భేదాలకు అతీతంగా భక్తులకు ఆశ్రయంగా నిలుస్తున్న అమీన్ పీర్ పెద్ద దర్గా దేశవ్యాప్తంగా విశిష్ట గుర్తింపు పొందిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా దర్గా ప్రతినిధులు, శిష్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు..

# రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మార్చేందుకు సీఎం చంద్రబాబు కృషి.

**డ్రోన్ సిటీగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయంలో సాంకేతిక విప్లవం తీసుకొచ్చాం.**

**రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం.**

**హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా కృష్ణా పుట్టపర్తి నియోజవర్గాన్ని సస్యశ్యామలం చేస్తాం.**

**ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే 95 శాతం నెరవేర్చాం.**

**ఈ రెండేళ్లలో సుపరిపాలనను ప్రజలకు అందించాం.**

**కూటమి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని ఈనెల 25 నుంచి ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేస్తాం.**

**రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రేపు పుట్టపర్తిలో కూటమి విజయోత్సవ బహిరంగ సభ ఏర్పాటు.**

**నియోజకవర్గంలో 13 736 క్వింటాళ్ల విత్తన వేరుశెనక్కాయలను 40% రైతులకు పంపిణీ**

**ఈనెల 20న అన్నదాత సుఖీభవ ద్వారా రూ. 7000 లు రైతు ఖాతాలో జమ చేస్తాం**

**పెడబల్లి లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఏర్పాటు చేసిన విత్తన వేరుశనక్కాయల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి. హాజరైన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,నియోజకవర్గ వ్యవసాయ అధికారులు.**





పుట్టపర్తి,జూన్ 18, అనంత సూర్యన్యూస్:ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిందని, రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు.పుట్టపర్తి మండలం పెడబల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం 113 మంది రైతులకు 40% ప్రభుత్వ సబ్సిడీతో విత్తన వేరుశెనక్కాయల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌ను డ్రోన్ సిటీగా అభివృద్ధి చేస్తూ వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చామని పేర్కొన్నారు.రాయలసీమ జిల్లాలకు హంద్రీ-నీవా ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలను అందించి పుట్టపర్తి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. టీడీపీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కుమారు 95 శాతం అమలు చేశామని, గత రెండేళ్లలో సుపరిపాలనను ప్రజలకు అందించామని అన్నారు.కూటమి ప్రభుత్వంలో ఈ రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి ఈ నెల 25వ తేదీ నుంచి ఇంటింటికి కూటమి ప్రభుత్వం అనే కార్యక్రమం ద్వారా ప్రజలకు వివరించనున్నట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా జూన్ 19న పుట్టపర్తిలో విజయోత్సవ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.నియోజకవర్గంలో ఖరీఫ్ సీజన్లకు రైతులకు 13,736 క్వింటాళ్ల విత్తన వేరుశెనక్కాయలను 40 శాతం సబ్సిడీతో పంపిణీ చేస్తున్నామని చెప్పారు. పెడపల్లిలో 334 మంది రైతులకు 111 క్వింటాళ్ల వేరుశెనక్కాయలను అందించినట్లు తెలిపారు.ఈ నెల 20వ తేదీన "అన్నదాత సుఖీభవ" పథకం కింద రైతుల ఖాతాల్లో రూ.7,000 చొప్పున జమ చేయనున్నట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో 46 లక్షల మంది రైతులకు సుమారు పదివేల కోట్ల రూపాయలు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతు ఖాతాల్లో నిధులు జమ చేస్తోందని వెల్లడించారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 45 వేల మంది రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూర్తోందని తెలిపారు. అంతేకాకుండా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో 65 లక్షల కుటుంబాలకు 33 వేల కోట్లు పెన్షన్లకు ప్రతి ఏటా ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు అదేవిధంగా దీపం పథకం ద్వారా 50 లక్షల గ్యాస్ కనెక్షన్లను ప్రభుత్వం మంజూరు చేస్తే ప్రత్యేక మూడు గ్యాస్ సిలిండర్ లను మహిళలకు ఉచితంగా ఈ ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. మరి ముఖ్యంగా కూటమి ప్రభుత్వంలో ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం ద్వారా 13 వేల రూపాయలు తల్లి ఖాతాలో జమ చేస్తున్నట్లు వెల్లడించారు. మహిళలకు తగిన ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రంలో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కూడా కూటమి ప్రభుత్వం కల్పించిందని గుర్తు చేశారు ఇవే కాకుండా అనేక సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబును డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ ను గుర్తుపెట్టుకుని ప్రజల ఆశీస్సులు కూటమి ప్రభుత్వానికి ఇవ్వాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో సహకార సొసైటీ అధ్యక్షులు విజయకుమార్ మాజీ జెడ్పిటిసి శ్రీరాం నాయక్ ,వ్యవసాయ శాఖ అధికారులు ఏడిఏ కృష్ణ మీనన్ ఏవోలు శ్రీవాణి నటరాజ్ సతీష్ బాబు, ప్రజాప్రతినిధులు, రైతులు, కూటమి పార్టీల నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.టిడిపి సీనియర్ నాయకుడు బొమ్మయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.పుట్టపర్తి మండలం సుబ్బరాయుడు పల్లికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు మాజీ వైస్ ఎంపీపీ బొమ్మయ్య తీవ్ర వెన్ను నొప్పితో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న అతన్ని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు పరామర్శించారు. పెడబల్లిలో విత్తన వేరుశనక్కాయల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు సుబ్బరాయన పల్లి లోని బొమ్మయ్య నివాసానికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న బొమ్మయ్యను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహా మేరకు చికిత్సలు పొంది త్వరగా కోలుకొని ఆరోగ్య జీవితం పొందాలని వారు ఆకాంక్షించారు. ఎమ్మెల్యే ,మాజీ మంత్రి వెంట కూటమి పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా మహాసభలు విజయవంతం




గార్లదిన్నె జూన్ 18 అనంత సూర్య : అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా మహాసభ ఈరోజు 18.6.2026న జిల్లా మహాసభ నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఇండ్ల ప్రభాకర్ రెడ్డి హాజరై దశ దిశ నిర్దేశాన్ని చేశారు ఆ తర్వాత రైతు కూలీ సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది జిల్లా అధ్యక్షులుగా కుడేరు రాయుడు,జిల్లా ఉపాధ్యక్షులుగా తరిమెల రామాంజ నేయులు,జిల్లా కార్యదర్శిగా పెనకచర్ల కృష్ణ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకో వడం జరిగింది మాపై నమ్మకం ఉంచి కమిటీని ఎన్నుకున్నందుకు రాష్ట్ర నాయకులు ఇండ్ల ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర, జిల్లా రైతు కూలీ సంఘం సీనియర్ నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞత అభినందనలు తెలియజేస్తున్నాం అందులో భాగంగా నన్ను నమ్మి నాకు జిల్లా ఉపాధ్యక్షులుగా బాధ్యతలు అప్పజెప్పినటువంటి ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ఉద్యమ నమస్కారాలు తెలియజేస్తున్నాన ఉద్యమ వందనాలతో తరిమెల రామాంజనేయులు జిల్లా ఉపాధ్యక్షులు రైతు కూలీ సంఘం మరియు సి.పి.ఐ. ఎం. ల్ న్యూ డెమోక్రాసి

# 30 ఏళ్ల నడిమివంక కాలుష్యానికి చెక్

- నాలుగు కాలనీలకు వరం
- ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, మున్సిపల్, ఇరిగేషన్ సిబ్బంది సమన్వయంతో శాశ్వత పరిష్కారం
- ఎమ్మెల్యేను సత్కరించిన కాలనీవాసులు


నేడిలా..


నాడిలా..

**అనంతపురం, జూన్ 18 అనంత సూర్య :**

గత 30 సంవత్సరాలుగా అనంతపురం వాసులను వేధిస్తున్న నడిమి వంక సమస్యకు చివరకు పరిష్కారం లభించింది. వర్షం పడితే చాలు పూడిక, మురుగు నీటితో నిండిపోయి రంగస్వామి నగర్, రజక నగర్, బాలాజీ నగర్, గౌరవ గార్డెన్స్ కాలనీల ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు ఆ దుస్థితికి స్వస్తి పలికారు. ప్రతి వర్షాకాలంలో వంకలో పూడిక పేరుకుపోవడం వల్ల మురుగునీరు వెనక్కి తిరిగి కాలనీల్లోకి వచ్చేది. ఇళ్లల్లోకి మురికి నీరు, దోమల బెడద, వ్యాధులు ప్రబలేవి. వర్షం మొదలవ్వగానే కాలనీ వాసుల గుండెల్లో గుబులు పుట్టేది. రంగస్వామి నగర్, రజక నగర్, బాలాజీ నగర్, గౌరవ గార్డెన్స్ ప్రాంతాలు నడిమి వంక ప్రభావానికి అత్యధికంగా గురయ్యేవి. మూడు దశాబ్దాలుగా ఎన్నో ప్రభుత్వాలు మారినా ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించలేకపోయాయి. వంక పొంగి పొర్లితే చిన్న పిల్లలు, వృద్ధులు ఇళ్ల నుండి బయటకు రాలేని పరిస్థితి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్, పాములు, దోమల వ్యాధులతో కాలనీవాసులు ప్రతి ఏటా ప్రమాదంలో బతికేవారు. ప్రస్తుతం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. మున్సిపల్ సిబ్బంది, ఇరిగేషన్ శాఖ అధికారులు సంయుక్తంగా కృషి చేసి వంకలో పూడిక తొలగింపు, కాలువ వెడల్పు, వంటి శాశ్వత చర్యలు చేపట్టారు. ఫలితంగా ఇక వర్షం వచ్చినా మురుగునీరు వెనక్కి రాకుండా సాఫీగా ప్రవహిస్తోంది. 30 ఏళ్ల కల నిజమైందని రంగస్వామి నగర్ వాసులు, రజక నగర్ మహిళలు, బాలాజీ నగర్ యువకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. "ఇన్నేళ్లు ఎవరూ చేయలేని పని దగ్గుబాటి ప్రసాద్ చేసి చూపించారు. మున్సిపల్, ఇరిగేషన్ సిబ్బంది కష్టం మరువలేనిది" అని కాలనీవాసులు పేర్కొంటున్నారు. ఈ శాశ్వత పరిష్కారాన్ని కొనసాగించేందుకు అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, మళ్లీ పూడిక పేరుకు పోకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ను అభినందిస్తూ.. కాలనీవాసులు శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

### ఆక్రమణలను ఉపేక్షించేది లేదు : ఎమ్మెల్యే దగ్గుపాటి

నగరంలో ఎక్కడ ఆక్రమణలు ఉన్నా ఉపేక్షించమని.. ఇది భవిష్యత్ ప్రయోజనాల దృష్ట్యా తీసుకుంటున్న చర్యలు మాత్రమేనని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. తాము చేపట్టే చర్యలకు ప్రజలంతా సహకరించాలని, ఇది ప్రజల కోసం పని చేసే ప్రభుత్వం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం కమిషనర్ జస్వంత్ కుమార్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సహకారంతో ఈ పనులు చేస్తున్నట్టు వెల్లడించారు. వేసవిలోనే కాల్వల్లో పూడికతీత పనులు చేపట్టామని, అలాగే వంకల మీద ఉన్న ఆక్రమణలు తొలగిస్తున్నట్లు చెప్పారు. ఇవి ఇరిగేషన్ కాల్వలు అయినప్పటికీ ప్రజలకు ఇబ్బంది కలగకూడదన్న ఉద్దేశంతో నగర పాలక సంస్థ నిధులతోనే పనులు చేస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుతం వంకల మీద ఉన్న ఆక్రమణలను, ఆ తర్వాత రోడ్లు, డ్రైన్లపై ఉన్న అక్రమణలు తొలగిస్తామన్నారు. ఇందులో మా స్వార్థం ఏమీ లేదు.. ప్రజల కోసమే చేస్తున్నా మని, నిబంధనల ప్రకారమే చేస్తున్నట్టు కమిషనర్ తెలిపారు.




### మెహన్‌కుమార్ శ్రమ మరువలేనిది

మరువ వంక పూడిక తీత పనుల్లో భాగంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాల మేరకు 48వ డివిజన్ టీడీపీ యూనిట్ ఇన్‌చార్జ్ మోహన్ కుమార్ శ్రమ మరువలేనిదని కాలనీవాసులు పేర్కొన్నారు. ఇంతటి పనిని దగ్గరుండి చేయించారని, ప్రతిరోజూ కాలనీలో తిరిగి సమస్యలు విని పరిష్కరించడంపై వారు ప్రశంసించారు. ఇందులో మున్సిపల్, ఇరిగేషన్ సిబ్బంది కష్టం కూడా మరువలేనిదని వారు అన్నారు.



# బుల్లెట్‌లో తిరుగుతూ..

## నగరంలో పర్యటించిన ఎమ్మెల్యే దగ్గుపాటి









**అనంతపురం, జూన్ 18 అనంత సూర్య ప్రతినిధి :**

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మరోసారి బుల్లెట్ ఎక్కి నగర వీధుల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యలపై ఫోకస్ పెట్టారు. తెల్లవారు జామున 5 గంటలకే తన నివాసం నుంచి బుల్లెట్‌పై ఒక్కరే పాతవూరులోని 5వ మస్టర్ కు వచ్చారు. ఎమ్మెల్యే సడన్ ఎంట్రీతో అక్కడున్న శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, సిబ్బంది అప్రమత్తమయ్యారు. విషయం తెలుసుకున్న కమిషనర్ జస్వంత్ కుమార్ కూడా అక్కడికి చేరుకున్నారు. మస్టర్‌లో సిబ్బంది హాజరు శాతం, ఎవరెవరు ఎక్కడ పని చేస్తున్నారన్నది పరిశీలించారు. తరచూ ఎందుకు ఫిర్యాదులు వస్తున్నాయన్న దానిపై ఆరా తీశారు. ప్రతి రోజు డోర్ టూ డోర్ చెత్త సేకరణ, డ్రైన్లు శుభ్రం జరగాల్సిందేనన్నారు. కమిషనర్‌తో కలిసి ఇటీవల వర్షానికి నీరు చేరిన ప్రాంతాల్లో పర్యటించారు. రాంనగర్, కోవూర్ నగర్, లక్ష్మీనగర్, జనశక్తి నగర్‌లో పర్యటిస్తూ.. అక్కడ నీరు చేరడానికి గల కారణాలను తెలుసుకున్నారు. శాశ్వత పరిష్కారం చేపట్టేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న దానిపై చర్చించారు. ఏ ప్రాంతానికి సంబంధించి ఆ ప్రాంతంలో చేపట్టాల్సిన పనులపై తక్షణ ఆదేశాలిచ్చారు. అనంతరం కళ్యాణ దుర్గం రోడ్డు దగ్గరలో గల అన్న క్యాంటీన్లకు భోజనం సరఫరా చేసే కిచన్‌ని పరిశీలించారు. అక్కడ ఆహారాన్ని కమిషనర్‌తో కలిసి రుచి చూశారు. వంటశాలలో శుభ్రతను గమనించారు. శుచి, శుభ్రత ఉండాలని.. తాజా కాయగూరలే వాడాలని సూచించారు. ఎక్కడైనా ఆహారం బాగా లేదన్న ఫిర్యాదు వస్తే.. ఆ రోజు చెల్లించాల్సిన డబ్బు ఇవ్వరని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నిర్లక్ష్యమే నేటి ఈ పరిస్థితికి కారణ మన్నారు. ఏరోజు డ్రైనేజీ వ్యవస్థను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. జనాభా పెరుగుతున్నా.. ఇంకా చిన్న డ్రైనేజీలు ఉన్నాయని.. చాలా చోట్ల ఈ వ్యవస్థ దెబ్బతిన్నా పట్టించుకోలేదన్నారు. అందుకే చిన్నపాటి వర్షానికే రోడ్లపైకి పెద్ద ఎత్తున నీరు చేరుతోందన్నారు. మాజీ మేయర్ సొంత డివిజన్ కొవ్వూరు నగర్‌లో పరిస్థితి దారుణంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. మొన్న కురిసిన వర్షానికి ఎక్కువగా ఇక్కడే ఇబ్బంది కల్గిందని.. ఇళ్లలోకి నీరు చేరాయని ప్రజలు ఫిర్యాదు చేశారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కనీసం సొంత డివిజన్‌ను కూడా పట్టించుకోకుండా.. ఇప్పుడు ప్రెస్ మీట్‌లు పెట్టి విమర్శలు చేస్తున్నారన్నారు. మేము శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నా మని.. జనశక్తి నగర్ ప్రాంతంలో కాల్వల్లో పూర్తి స్థాయిలో పూడిక తీస్తున్నామన్నారు. నడిమివంకపై 40 అడుగుల వెడల్పు, 15 అడుగుల లోతుతో కల్వర్ట్ నిర్మిస్తున్నామన్నారు. ఇకపై ఎంత పెద్ద వర్షం వచ్చినా నీరు చేరకుండా శాశ్వత చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

### హామీల అమలులో
# కూటమి ప్రభుత్వం విఫలం

- విజయోత్సవాలు నిర్వహించుకోవడం ప్రజలను మోసం చేయడమే..
- ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సంతోష్ కుమార్




**అనంతపురం, జూన్ 18 అనంత సూర్య :**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తున్నా.. ఎన్నికల సమయంలో ఉద్యోగులు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సంతోడష్ కుమార్ తీవ్రంగా విమర్శించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలు, పీఆర్సీ సమస్యలు, ఖాళీ పోస్టుల భర్తీ, కాంట్రాక్ట్ మరియు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ వంటి కీలక అంశాలపై ఎలాంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదని ఆయన అన్నారు. అదేవిధంగా, నిరుద్యోగ యువతకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఉద్యోగాల హామీలు, నిరుద్యోగ భృతి, పారదర్శక నియామకాలు వంటి వాగ్దానాలు అమలు కాకపోవడంతో లక్షలాది మంది యువత తీవ్ర నిరాశలో ఉన్నారని పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్న సమయంలో ప్రభుత్వం విజయోత్సవాలు నిర్వహించుకోవడం ప్రజల ఆవేదనను అవమానపరచడమేనని ఆయన అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రచార ఆర్భాటాలకు ప్రాధాన్యం ఇవ్వడం సరైన పాలనా విధానం కాదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యలపై దృష్టి సారించి ఎన్నికల హామీలను అమలు చేయాలని, లేకపోతే ప్రజలే తగిన సమయంలో తగిన గుణపాఠం చెబుతారని సంతోష్ కుమార్ హెచ్చరించారు.

### కూటమి పాలనలో
# పబ్లిసిటీ ఫుల్.. అభివృద్ధి నిల్

- అన్ని వర్గాలను మోసం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే
- వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు మొఘల్ సైఫుల్లా బేగ్ విమర్శ




**అనంతపురం, జూన్ 18 అనంత సూర్య :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో పబ్లిసిటీ ఫుల్ తప్పా అభిరుద్ధి, సంక్షేమం నిల్ అని వైసీపీ మైనార్టీ విభా గం జిల్లా అధ్యక్షులు మొఘల్ సైఫుల్లా బేగ్ విమర్శించారు. జిల్లా వైసీపీ కార్యాల యంలో వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్, ఎస్టీ సెల్ విభాగం అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో కూటమి నేతలు సూపర్ సిక్స్ అని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి అయినా, ఏ ఒక్క హామీని అమలు చేయకపోగా సుపరిపాలన అంటూ పబ్లిసిటీ చేసుకుంటున్నారని విమర్శించారు. సుపరిపాలన అని చెప్పాల్సింది ప్రజలు అని, మీరంతకు మీరు చెప్పుకోవాల్సింది కాదని ఆయన ఎద్దేవా చేశారు. నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి, 50 ఏళ్లకే పింఛన్‌లు ఇవ్వలేదని, ఆరోగ్య శ్రీ నిర్వీర్యం చేశారని, ఉద్యోగులను కూడా మోసం చేశారని, మెగా డీఎస్సీ.. దగా డీఎస్సీగా మారిందని విమర్శించారు. కూటమి పాలనలో ప్రచార ఆర్భాటాలు తప్పా ఆచరణలో చేసేది ఏమి లేదన్నారు. అదేవిధంగా అనంతపురం అర్బన్‌లో స్టాక్ మార్కెట్ మాదిరి అంకెల్లో అభిరుద్ధి పెరిగినట్లు చూపిస్తారని ఒక రోజు రూ.130 కోట్లు అంటారు, మరో రోజు రూ.180 కోట్ల అభివృద్ధి పనులు జరిగినట్లు చెప్పుకుంటున్నారని, ఆచరణలో మాత్రం కాంట్రాక్టర్లు, టీడీపీ నేతలే అభివృద్ధి చెందారని ఎద్దేవా చేశారు. అనంతపురం నగరంలో నాటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి హయాంలో ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలే నేటికీ కనిపిస్తున్నాయన్నాయి తప్పా.. కూటమి పాలనలో చేశామని చెప్పుకుంటున్న ఒక్క అభివృద్ధి పని కనిపించడం లేదన్నారు. అదేవిధంగా ఓటర్ల జాబితా సవరణ పక్రియలో భాగంగా జరుగుతున్న 'సర్' పట్ల ఓటర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రధానంగా వైసీపీ ఓట్లు తొలగించే కుట్ర జరుగుతోందని, వైసీపీ శ్రేణులు అప్రమత్తంగా ఉండి ఓట్లు కాపాడుకోవాలని ఆయన సూచించారు. సమావేశంలో మైనార్టీ విభాగం నగర కార్యదర్శి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం




**అనంతపురం, జూన్ 18 అనంత సూర్య :** బీసీల హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలమైందని బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్య క్షుడు సాకే నరేష్ పేర్కొన్నారు. గురువారం బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో కోర్ కమిటీ సమావేశం నిర్వహిం చారు. సమావేశానికి ముఖ్య అతిథిగా సాకే నరేష్ హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా బీసీలకు చేసిందేమి లేదని, నిధులు లేని బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్ల నియామకం తప్ప ఏమి చేయలేదన్నారు. రాష్ట్రంలో బీసీ కార్పొరేషన్లు దిష్టి బొమ్మలా ఉన్నాయని, ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వానికి వెన్నుగా ఉంటే అధికారంలోకి వచ్చిన తరువాత బీసీలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇచ్చిన హామీలలో 50 ఏళ్ళు దాటిన వారికి పెన్షన్, నిరు ద్యోగ భృతి, 18 ఏళ్ళు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెం దరు, ఆదరణ పథకం అమలుతో పాటు పేదలను పూర్ టు రిచ్ చేస్తానని చెప్పి ఏ ఒక్కటీ అమలు చేయలేదని తెలిపారు. హామీల అమలు కోసం బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్ద ఎత్తున పోరా టాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ స్వామి, రజక సంఘం జిల్లా అధ్యక్షులు మల్లేష్, ఉపాధ్యక్షులు మధు, సహాయకార్యదర్శి కదిరిప్ప, మురళి, వెంకటేష్, రామ్మోహన్, లింగమయ్య, శ్రీరాములు, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ కార్యదర్శికి సత్కారం



**అనంతపురం, జూన్ 18 అనంత సూర్య :** జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి జె.శివ ప్రసాద్‌ను పలువురు కవులు ఆత్మీయంగా సత్కరించారు. ఏపీ గ్రంథాలయ పరిషత్ పూర్వ సభ్యులు, కవి గుత్తా హరి సర్వోత్తమ నాయుడు ఆధ్వర్యంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలోని కవులు రచయితలను ప్రోత్సహించాలని కోరారు. సంస్థ అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు.

Editor, Published and Owned by C Hari Krishna, Published from D.no 1-3-780, Rajaka Nagar, Anantapur - 515001, Printed from NALIVELI EXPRESS PRINTERS Hno. 1-1A9T-10, Main Road, Pattikonda, Kurnool 518380, EDITOR : C HARI KRISHNA" Mobile number: 9182495405